నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**లక్ష్మీప్రియ**

తెలంగాణకు చెందిన బాలిక పెండ్యాల లక్ష్మీప్రియకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం లభించింది. న్యూఢిల్లీలో జనవరి 22న జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేశారు. లక్ష్మీ ప్రియ కూచిపూడి నృత్యంలో కనబరుస్తున్న ప్రతిభకు ఈ అవార్డు దక్కింది. ఆమెతో పాటు మరో 9 మంది బాలికలు, 9 మంది బాలురు ఈ పురస్కారాలు అందుకున్నారు.



# ‘వడక్కు వాజ్‌కిరతు - తేర్పు తాయికిరతు’ అర్థం ఏమిటి?

1. **పంజాబ్‌లో తలెత్తిన ఖలిస్థాన్ ఉద్యమ నినాదం?**
1) సిక్కు మత పునరుద్ధరణ
2) సిక్కు మత ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణ
3) సిక్కుల ప్రత్యేక సార్వభౌమాధికార రాజ్యం ఏర్పాటు
4) సిక్కుల ప్రత్యేక అస్థిత్వ పరిరక్షణ, ప్రత్యేక సిక్కు గురుద్వారాల నిర్మాణం

2. **స్టేట్‌మెంట్స్**
ఎ. ఖలిస్థాన్ జాతీయ కౌన్సిల్ కార్యదర్శి హోదాలో బల్బీర్ సింగ్ ఖలిస్థాన్ కరెన్సీని, ఖలిస్థాన్ ప్రత్యేక పాస్‌పోర్ట్‌ను విడుదల చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది
బి. 1988లో జరిగిన ఆపరేషన్ బ్లూ స్టార్ ద్వారా సిక్కు ఉగ్రవాది భింద్రెన్‌వాలేను అంతమొందించినప్పటికీ 1998 వరకు ఖలిస్థాన్ ఉద్యమం కొనసాగింది
**సరికాని స్టేట్‌మెంట్/ స్టేట్‌మెంట్లను గుర్తించండి?**
1) ఎ 2) బి
3) ఎ, బి 4) రెండూ సరైనవే

3. **ఈశాన్య రాష్ట్రాల్లో వేర్పాటువాదాన్ని నిర్మూలించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టం?**
1) అంతర్గత భద్రత నిర్వహణ చట్టం- 1971
2) అంతర్గత భద్రత పరిరక్షణ చట్టం- 1972
3) ఈశాన్య రాష్ట్రాల పరిరక్షణ చట్టం- 1971
4) ఈశాన్య రాష్ట్రాల అంతర్గత భద్రత నిర్వహణ చట్టం- 1972

4. **ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా నాగాలాండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యింది?**
1) 13వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 14వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 15వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 16వ రాజ్యాంగ సవరణ చట్టం

5. **ఏ ఒప్పందం ప్రకారం అసోంలోని బోడో ప్రాంతాన్ని 6వ షెడ్యూల్‌లో చేరుస్తూ 46 మంది సభ్యులతో కూడిన బోడోల్యాండ్ ప్రాదేశిక మండలిని ఏర్పాటు చేశారు?**
1) మొదటి బోడో ఒప్పందం- 1993
2) రెండో బోడో ఒప్పందం- 2003
3) మూడో బోడో ఒప్పందం- 2013
4) నాలుగో బోడో ఒప్పందం- 2023

6. **చోటానాగపూర్ ప్రాంతంలో గిరిజన, గిరిజ నేతరుల మధ్య భూమి బదిలీని నిషేధించిన చట్టం?**
1) చోటానాగపూర్ ల్యాండ్ ప్రొటెక్షన్ యాక్ట్- 1869
2) చోటానాగపూర్ టెనెన్సీ యాక్ట్- 1869
3) చోటానాగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ప్రొహిబిషన్ యాక్ట్- 1869
4) చోటానాగపూర్ ల్యాండ్ కన్వర్షన్ ప్రొహిబిషన్ యాక్ట్- 1869

7. **జతపర్చండి.**

| ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం | రాష్ట్రం |
|---|---|
| ఎ. దిమరాజీ ఉద్యమం | 1. ఉత్తరప్రదేశ్ |
| బి. మిథిలాంచల్ ఉద్యమం | 2. ఒడిశా |
| సి. అవధ్ ఉద్యమం | 3. బిహార్ |
| డి. కోసల్ ఉద్యమం | 4. అసోం |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-2, బి-4, సి-3, డి-1
4) ఎ-3, బి-1, సి-2, డి-4

8. **మహాజన్ ప్యానల్ రిపోర్ట్ ఏ అంశానికి సంబంధించింది?**
1) ఒడిశాలో ప్రత్యేక కోసల రాష్ట్రం ఏర్పాటు
2) కాసరగోడ్ జిల్లాలను విడగొట్టి ఉత్తర ప్రాంతాన్ని కర్ణాటకలో కలపడం
3) తమిళనాడులోని తులునాడు ప్రాంతానికి స్వయం ప్రతిపత్తి కల్పించడం
4) మహారాష్ట్రలోని 4 జిల్లాలతో కూడిన ప్రత్యేక కొంకణ్ రాష్ట్ర ఏర్పాటు

9. **ఏ రాష్ట్రాల సరిహద్దుల్లోని ప్రాంతాలను కలిపి కొంగునాడు రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్యమం జరుగుతున్నది?**
1) కర్ణాటక, తమిళనాడు, కేరళ
2) కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ
3) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి
4) మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర

10. **ఫ్రెంచ్, పోర్చుగీస్ వలస ప్రాంతాలైన గోవా, డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలి, పుదుచ్చేరి ఎప్పుడు భారత్‌లో విలీనమయ్యాయి?**
1) 1960 2) 1961
3) 1962 4) 1963

11. **తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించిన రోజు?**
1) 2014, మార్చి 1
2) 2014, ఏప్రిల్ 1
3) 2014, మే 1 4) 2014, జూన్ 1

12. **ప్రత్యేక ద్రవిడిస్థాన్ ఉద్యమ నినాదం ‘వడక్కు వాజ్‌కిరతు - తేర్పు తాయికిరతు’ అర్థం ఏమిటి?**
1) ఉత్తర భారతదేశం వికాసం చెందుతుండగా దక్షిణ భారతదేశం వెనుకబడిన ప్రాంతంగా మారుతున్నది
2) ఉత్తర భారతదేశం రాజకీయంగా దక్షిణ భారతదేశాన్ని పరిపాలిస్తున్నది
3) ఉత్తర భారతదేశం ఆధిపత్య కులాల పరిధిలో ఉండగా దక్షిణ భారతదేశం వెనుకబడిన కులాల పరిధిలో ఉన్నది
4) భారతదేశం నుంచి ప్రత్యేక ద్రవిడిస్థాన్ దేశం ఏర్పాటు అనివార్యం

13. **పాకిస్థాన్ సైన్యం కశ్మీర్‌లోకి ప్రవేశించి కశ్మీర్ ప్రాంతాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం జరుగుతున్న క్రమంలో 1947, అక్టోబర్ 26న కశ్మీర్ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి సంబంధించిన ఒప్పందంపై సంతకం చేసినవారు?**
1) షేక్ అబ్దుల్లా
2) రాజా విక్రమ్ సింగ్
3) రాజా హరిసింగ్
4) షేక్ సలాముల్లా




14. **ఆంధ్రప్రదేశ్ నుంచి ఆంధ్రప్రాంతాన్ని వేరు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో జై ఆంధ్ర ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైంది?**
1) 1971 2) 1972
3) 1973 4) 1974

15. **కూచ్ రాజ్ బోంగ్షీ అనే దళిత కమ్యూనిటీ, కాంతాపూర్ లిబరేషన్ ఆర్గనైజేషన్ ఏ ప్రాంతంలోని 7 జిల్లాలతో కూడిన కాంతాపూర్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం చేస్తున్నాయి?**
1) నార్త్ బెంగాల్ 2) సౌత్ బెంగాల్
3) నార్త్ బిహార్ 4) సౌత్ బిహార్

16. **స్టేట్‌మెంట్స్**
ఎ. ది ఫ్రెంచ్ డిక్లరేషన్ ఆఫ్ రైట్స్ మ్యాన్ అండ్ సిటిజన్ (1789)
బి. అమెరికన్ బిల్ ఆఫ్ రైట్స్ (1791)
సి. అంతర్జాతీయ మానవ హక్కుల సంవత్సరం 2010
డి. హ్యూమన్ రైట్స్ వాచ్ 1988
**సరికాని స్టేట్‌మెంట్స్‌ను గుర్తించండి?**
1) ఎ 2) ఎ, బి
3) సి 4) సి, డి

17. **రాజ్యాంగంలోని నిబంధన 352(1) ప్రకారం అంతర్గత కల్లోలం అనే కారణంతో 1975, జూన్ 25 అర్ధరాత్రి నుంచి జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించిన నాటి రాష్ట్రపతి ఎవరు?**
1) నీలం సంజీవరెడ్డి
2) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
3) శంకర్ దయాళ్ శర్మ
4) జాకీర్ హుస్సేన్

18. **ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 1927, డిసెంబర్ 22న ఎక్కడ జరిగిన సభలో మొదటిసారి మానవ హక్కుల గురించి ప్రత్యేకంగా చర్చించారు?**
1) మద్రాస్ 2) కలకత్తా
3) నాగపూర్ 4) అహ్మదాబాద్

19. **జవహర్‌లాల్ నెహ్రూ ప్రత్యేక కృషి వల్ల 1936లో ఏర్పాటైన ఇండియన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ వరుసగా....**
1) రవీంద్రనాథ్ ఠాగూర్, సరోజినీ నాయుడు
2) సరోజినీ నాయుడు, కేబీ మీనర్
3) కేబీ మీనన్, సత్యేంద్రనాథ్ ఠాగూర్
4) సత్యేంద్రనాథ్ ఠాగూర్, లాలా లజపతి రాయ్

20. **స్టేట్‌మెంట్స్**
ఎ. జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను 1993, అక్టోబర్ 12న ఏర్పాటు చేశారు
బి. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యులను గవర్నర్ తొలగిస్తారు
సి. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లు అర్ధ న్యాయ వ్యవస్థలుగా పని చేస్తాయి
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) బి సరైనది, ఎ, సి తప్పు
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, సి సరైనవి, బి తప్పు

21. **ది స్ట్రగుల్ ఫర్ సివిల్ లిబర్టీస్ అనే గ్రంథానికి సంబంధించి సరైన అంశం?**
1) మానవ హక్కులపై కేజీ కన్నాభిరన్ రాసిన గ్రంథం
2) బ్రిటిష్ వలస పాలన కాలంలో జరిగిన పౌర హక్కుల ఉద్యమాల గురించి రామ్ మనోహర్ లోహియా రాసిన గ్రంథం
3) బ్రిటిష్ వలస పాలన కాలంలో జరిగిన జాతీయోద్యమం సుభాష్ చంద్ర బోస్ రాసిన గ్రంథం
4) ఈశాన్య రాష్ట్రాల్లో పారా మిలిటరీ దళాలు మహిళలపై జరిపిన అకృత్యాల గురించి కేబీ మీనన్ రాసిన గ్రంథం

22. **జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో పౌర హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జయప్రకాశ్ నారాయణ్ స్థాపించిన సంస్థ?**
1) ఇండియన్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ అండ్ డెమొక్రటిక్ రైట్స్
2) పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ అండ్ డెమొక్రటిక్ రైట్స్
3) సివిల్ లిబర్టీస్ అండ్ డెమొక్రటిక్ రైట్స్
4) సివిల్ లిబర్టీస్ అండ్ పీపుల్స్ రైట్స్

23. **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970వ దశకంలో పౌర హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన కమిటీ?**
1) సివిల్ లిబర్టీస్ కమిటీ
2) డెమొక్రటిక్ రైట్స్ కమిటీ
3) పీపుల్స్ సివిల్ రైట్స్ కమిటీ
4) పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ

24. **స్టేట్‌మెంట్స్**
ఎ. ఐక్యరాజ్యసమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటనను 1948, డిసెంబర్ 10న విడుదల చేసింది
బి. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థను 1961లో నెలకొల్పారు
సి. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన నివేదికను రూపొందించే హెల్సింకీ వాచ్ (1978) సంస్థ పేరును 1985 నుంచి హ్యూమన్ రైట్స్ వాచ్‌గా పిలుస్తున్నారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) బి సరైనది, ఎ, సి తప్పు
3) ఎ, బి, సి సరైనవి
4) ఎ, బి, సి తప్పు

25. **స్టేట్‌మెంట్స్**
ఎ. 1974లో హైదరాబాద్‌లో ఏర్పాటైన అభ్యుదయ మహిళా సంఘం మహిళల సమస్యలకు వ్యతిరేకంగా వామపక్ష భావజాలంతో పోరాడుతున్నది
బి. 1977లో హైదరాబాద్‌లో ఏర్పాటైన స్త్రీ శక్తి సంఘటన్ మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) బి సరైనది, ఎ తప్పు
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

26. **హత్యాచారం లేదా లైంగిక వేధింపులకు గురైన మహిళల పేరును బహిర్గతం చేయరాదని సుప్రీంకోర్టు ఏ కేసు విషయంలో వెల్లడించింది?**
1) ఢిల్లీ డొమెస్టిక్ వర్కింగ్ ఉమెన్స్ ఫోరం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1994)
2) గుజరాత్ డొమెస్టిక్ వర్కింగ్ ఉమెన్స్ ఫోరం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1995)
3) వర్కింగ్ ఉమెన్స్ ఫోరం వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు (1994)
4) వర్కింగ్ ఉమెన్స్ ఫోరం వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ (2022)

27. **ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు అనే నినాదాన్ని ప్రచారం చేసినవారు?**
1) అంబేద్కర్
2) జ్యోతిరావు పులే
3) నారాయణ గురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

28. **గోండులు సంప్రదాయకంగా జరుపుకొనే కేస్లాపూర్ జాతరలో ఏ దేవతను పూజిస్తారు?**
1) నల్లతాచు పాము
2) నాగుపాము
3) రక్తపింజర పాము
4) కనికట్టు పాము

29. **చారు మజుందార్, కాను సన్యాల్‌ల నాయకత్వంలో ప్రారంభమైన నక్సల్బరీ ఉద్యమానికి ప్రేరణ ఇచ్చిన ఉద్యమం?**
1) తేబాగ ఉద్యమం
2) కిసాన్ సంఘటన్
3) నీలిమందు రైతుల తిరుగుబాటు
4) చంపారన్ రైతు ఉద్యమం

30. **తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లక్ష్యం కానిది?**
1) నిజాం నిరంకుశ పాలన
2) భూస్వామ్య వ్యవస్థ నిర్మూలన
3) మద్యపాన నిషేధం
4) రైతు కూలీలు, మహిళలకు భూములపై సంపూర్ణ హక్కును కల్పించడం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-2, | 3-1, | 4-1, |
| 5-2, | 6-2, | 7-2, | 8-2, |
| 9-1, | 10-3, | 11-1, | 12-1, |
| 13-3, | 14-2, | 15-1, | 16-4, |
| 17-2, | 18-1, | 19-2, | 20-4, |
| 21-2, | 22-2, | 23-1, | 24-3, |
| 25-3, | 26-1, | 27-3, | 28-2, |
| 29-1, | 30-4. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

